వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

షాద్‌నగర్‌టౌన్, నవంబర్ 23: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి సూచించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం పరిశీలించి వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయాలన్నారు. 5సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పకుండా వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కొందుర్గు వైద్యాధికారి అమృతాజోసఫ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డీపీఎంవో వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో మంజులవాణి, పీహెచ్‌ఎన్ దియా, ఎంపీహెచ్‌ఈవోలు శ్రీనివాస్, అన్వర్, సీనియర్ అసిస్టెంట్ భగవత్, హెల్త్ అసిస్టెంట్ రాఘవులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనే లక్ష్యం

ఆమనగల్లు, నవంబర్ 23: అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఐదో రోజు కొనసాగింది. 30 మందికి ఐవోల్ ఆపరేషన్‌ను పూర్తి చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం
కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లులో నిర్మిస్తున్న దవాఖాన ఆవరణలో మాట్లాడుతున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 23: ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మండిపడ్డారు. ఆమనగల్లు పట్టణంలో రూ.17.50 కోట్లతో చేపడుతున్న 50 పడకల ప్రభుత్వ దవాఖానను స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 30 పడకల ఆమనగల్లు ప్రభుత్వ దవాఖానను 50 పడకలకు పెంచి నూ.17.50 కోట్లు నూతన భవన నిర్మాణానికి మంజూరు చేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయంలోనే కల్వకుర్తి పట్టణంలో 100 పడకల దవాఖానను మంజూరు చేసి సర్వే నంబర్ 99లో 3-30 గుంటల భూమిని కేటాయిస్తూ నూతన భవన నిర్మాణానికి రూ.27కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో రూ.2.50 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల విషయంలో కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయడంతో ఆగిపోయిందని, ఈ కళాశాల స్థల వివాదాన్ని పరిష్కరించి అసంపూర్తిగా నిలిచిన పనులకు రూ. 10 కోట్లు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గతంలో మంజూరైన డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని, పాల్‌టెక్నిక్ కళాశాలకు 20 ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ దవాఖాన నిర్మాణానికి రూ. 1.75 కోట్లు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించకుండా ప్రభుత్వం మొద్దునిద్ర పోతుందని ఆయన దుయ్యబట్టారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.4.75 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు పనులకు నిధులు విడుదల చేయక అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. రూ.10 కోట్లు కేటాయించిన సురసముద్రం సుందరీకరణ పనులు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు నత్తనడకన జరుగుతుందని, రైతులకు ఇప్పటి వరకు రైతుబంధు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. కేఎల్ఐ ఫీ -82 కాల్వ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి నాగిళ్ల చివరి ఆయకట్టు వరకు నీరందించాలని ఆయన డిమాండ్ చేశారు.

త్వరలో చలో లగచర్ల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొడంగల్ ప్రాంతంలోని లగచర్ల, రోటిబండ తండా, హకీంపేట, పోలేపల్లి తదితర తండా, గ్రామాల్లో వేలాది ఎకరాలు ఫార్మా పేరుతో ప్రభుత్వం భూమి సేకరిస్తూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. అక్రమ కేసులు పెడుతూ జైళ్లలో పెట్టడంసరికాదని ఈ వైఖరీని నిరసిస్తూ త్వరలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి 100 వాహనాల్లో చలో లగచర్లకు బయలు దేరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నేనావత్ అనురాధ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, నాయకులు సయ్యద్ ఖలీల్, రఘు, రాములు, గుత్తి బాలస్వామి, ఖాదర్, రమేశ్‌నాయక్, ప్రసాద్, యాదయ్య, గణేశ్, దేవేందర్, గణేశ్‌నాయక్, శ్రీరామ్ పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోవాలి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 23 : విద్యార్థులు సైన్స్‌పట్ల ఆసక్తి పెంపొందించుకుని, మూఢనమ్మకాలు వదిలేయాలని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు అన్నారు. శనివారం టీఎస్ యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబురాలు మండలస్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణంరాజు, ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి హీర్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని శాస్త్రవేత్తలుగా ఎదుగాలని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు నర్సింహ, బొందయ్య, కోశాధికారి రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గాన్నీరాం, కోదండరాం, దామోదర్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ అయ్యప్ప

యాచారం, నవంబర్23 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ అయ్యప్ప అన్నారు. మండలంలోని గున్‌గల్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలతో పాటు బాలికల వసతిగృహాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల, వసతిగృహంలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాసిరకమైన భోజనం అందిస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల్, నవంబర్ 23: నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికీ అండగా ఉంటామని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఇటీవల మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో, కడ్తాల్‌కు చెందిన తుప్పరి రాజు, సిద్ధిగారి మహేశ్ మృతి చెందారు. శనివారం కడ్తాల్ గ్రామంలో బాధిత కుటుంబాలను ఆయన స్థానిక నాయకులతో పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ఆయన ఐదు వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు శ్రీనుగుప్తా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు అంజి, మహేశ్, సురేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నల్లచట్టాలను రద్దు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

ఆమనగల్లు, నవంబర్ 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం భవనంలో సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో కార్మికులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 27న దేశ వ్యాప్తంగా జరిగే మహాధర్నాలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మికులు సురేందర్, యాదయ్య, జహంగీర్, రమేశ్, లక్ష్మణ్, చంద్రూనాయక్, జలాల్, సుధీర్, పెద్దయ్య, కిరణ్, నర్సింహ, కృష్ణయ్య, రేఖనాయక్, పాండు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

తుర్కయాంజాల్, నవంబర్ 23: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 19 బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను శనివారం మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టెస్కాబ్ వైస్ చైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరిత, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, కౌన్సిలర్లు ధన్‌రాజ్, టోర్నమెంట్ చైర్మన్ ధన్‌రాజ్‌గౌడ్, నాయకులు శివకుమార్, నిర్వాహకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

కడ్తాల్, నవంబర్ 23: నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏంబీఏ గార్డెన్స్‌లో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల్ నాలుగు మండలాలకు సంబంధించిన, వివిధ శాఖల అధికారులతో ఎంపీ, ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్, వ్యవసాయ, పరిశ్రమలు, విద్యా, వైద్య, ఆర్‌అండ్‌బీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ, మైనర్ ఇరిగేషన్ శాఖల పనితీరును, పురోగతిని వారు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కారించాలని, పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీఈవో సుశీందర్‌రావు, డీఆర్‌డీవో పీడీ శ్రీలత, పరిశ్రమల శాఖ జేడీ శ్రీలక్ష్మీ, ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఏఎంసీ నూతన చైర్మన్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు నరేశ్‌నాయక్, రమేశ్‌గౌడ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెల్లివెరిసిన మతసామరస్యం

అయ్యప్ప మాలధారులకు భిక్ష అందించిన మైనార్టీ నాయకుడు
పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

అయ్యప్ప మాలధారులతో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మైనార్టీ నాయకుడు మహ్మద్ గౌస్

కడ్తాల్, నవంబర్ 23: అయ్యప్ప మాలధారులకు భిక్షను అందజేసి మతసామరస్యాన్ని చాటిన మైనార్టీ నాయకుడు మహ్మద్‌గౌస్‌ను మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అభినందించారు. శనివారం మధ్యాహ్నం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకుడు మహ్మద్‌గౌస్ అయ్యప్పమాలధారులకు భిక్ష అందజేశాడు. ఈ కార్యక్రమంలో జైపాల్‌యాదవ్ పాల్గొన్ని మాట్లాడారు. కులమతాలు వేరైనా సమాజంలో అందరూ ఒక్కటేనని, ఇలాంటి కార్యక్రమాలు మనలోని ఐక్యతను చాటుతాయని తెలిపారు. ఏడు సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు అల్పాహారం, భిక్ష ఏర్పాటు చేస్తున్న గౌస్‌ను పలువురు నాయకులు అభినందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు శ్రీను, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు నరేందర్‌రెడ్డి, మహేశ్, మాలధారులు భీముడు, బిక్కునాయక్, రాంరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, విజయ్, రాజు, శ్రీకాంత్, శ్రీశైలం, మహేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

యాచారం, నవంబర్23: దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ కృష్ణంరాజు అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో మహిళలు, వృద్ధులకు దొంగతనాలు, సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఆయన సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి సమాచారం అడిగినా చెప్పొద్దన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ కృష్ణంరాజు

చెత్త తొలగింపు

మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించిన అనంతరం

తుర్కయాంజాల్, నవంబర్ 23 : నమస్తే తెలంగాణ పత్రికలో సమస్యల వలయంలో సర్కార్ బడి శీర్షికన ప్రచురితమైన కథనానికి తుర్కయాంజాల్ మున్సిపల్ అధికారులు స్పందించారు. శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధికారులు కొహెడ ప్రభుత్వ పాఠశాల పక్కనే వేసిన చెత్త డంప్‌ను తొలగించారు. అదే విధంగా పాఠశాల ఆవరణలో కృష్ణానీరు నిలవకుండా చర్యలు తీసుకుంటామని పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు.

విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 23: కేంద్ర ప్రభుత్వం, ఏఐసీటీఈ, ఎంఐసీ, వద్వానీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉపాధ్యాయుల ఐడీఈ బూట్ క్యాంప్ శనివారం ముగిసింది. తెలంగాణ నోడల్ సెంటర్ అయిన మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులను సంస్థల వ్యవస్థాపకులుగా మార్చడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ఈ తరహా క్యాంపులు మరిన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని వక్తలు అభిప్రాయపడ్డారు. విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని చెప్పారు. కార్యక్రమంలో పల్లవి కాలేజీ చైర్మన్ మల్కా కొమరయ్య, వివిధ సంస్థల ప్రతినిధులు షేక్ వసీం, అనుపమ పాండే, కే ప్రణీతా రాణి, కాలేజీ ప్రతినిధులు నవీన్‌కుమార్, రామశేషగిరిరావు, ఎంబీ రాజు, సాయి హరీశ్, ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

బూట్ క్యాంప్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు

మాడ్గుల, నవంబర్23: మండలంలోని ఆవురుపల్లి గ్రామ శివారులోని మిషన్ భగీరథ తాగునీరు పైపు పగిలి నీరు వృథాగా పారుతున్నదని నమస్తే తెలంగాణ దిన పత్రికలో వచ్చిన వార్తకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే స్పందించి పైపు పగిలిన చోట మరమ్మతు చేసి వృథాగా నీటిని అరికట్టారు.

పగిలిన చోట మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

విరాళం అందజేస్తున్న ఉపాధ్యాయురాలు దుర్గాభవాని

షాబాద్, నవంబర్ 23: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని తాళ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో అదే పాఠశాలకు చెందిన బయోసైన్స్ ఉపాధ్యాయురాలు దుర్గాభవాని పాఠశాల అభివృద్ధికి రూ.40వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సంగమేశ్వర్‌రెడ్డి, కిరణ్మయి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మాడ్గుల, నవంబర్23: మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గ్యార నర్సింహ మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి రూ.20వేలు, బియ్యం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ శేఖర్‌గౌడ్, ప్రవీణ్, మహేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, గురునాథం, వెంకటయ్య, ఎల్లయ్య, సైదులుగౌడ్, శ్రీరాములుగౌడ్, రామకృష్ణ, అంజయ్య, వెంకటయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య సేవలు అందించాలి

మొయినాబాద్, నవంబర్ 23 : పశువులకు వైద్య సేవలు అందించాలని పశు వైద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని బాకార గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులకు గర్భకోశ వ్యాధులను గుర్తించి వైద్య సేవలు అందించారు. అదే విధంగా చూడి పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. 108 జీవాలకు సాధారణ చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులు, జీవాల్లో సంరక్షణ చర్యలు చేపట్టి తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి అహ్మద్, సిబ్బంది కుమార్, శ్రీను, బాలకృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

యాచారం, నవంబర్ 23: దేశంలో బీజేపీ సర్కార్ అవలంబిస్తున్న రైతు, కార్మిక, ప్రజా, ఆర్థిక, మతోన్మాద వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ఈ నెల 26న వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని మాల్, మాల్ మార్కెట్‌లో ధర్నాకు సంబందించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. రైతులు, కార్మికులు, ప్రజలకు కరపత్రాలను పంచుతూ మోడి అరాచక పాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలతో దేశ ప్రజలు, రైతులు, కార్మికులు ఎంతగానో నష్టపోతున్నారన్నారు. అదానీ, అంబానీలకు బీజేపీ సర్కారు పెద్దపీట వేస్తూ నిరుపేద, సామాన్యులను పూర్తిగా విస్మరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఒరుగబెట్టిందేమిలేదన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న అంజయ్య

పారిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

కడ్తాల్, నవంబర్ 23: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో శనివారం సత్యసాయి జయంతిని పురస్కరించుకొని సత్యసాయి భజన మండలి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ గంగాపురం చెన్నకిషన్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మహేశ్, సభ్యులు రాజేందర్‌యాదవ్, శ్రీను, లక్ష్మయ్య, కుమార్‌గౌడ్, రమేశ్, వైద్యుడు సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఆదిబట్ల, నవంబర్ 23: ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలోని 5వ వార్డులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు, రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీను, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, నాయకులు రాజు, మహేందర్, శ్రీనాథ్, మహేందర్, జంగమ్మ, నాగమ్మ, శ్రీకాంత్, అర్జున్ పాల్గొన్నారు.

కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

జోగినపల్లి బీ.ఆర్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో పీవీ నర్సింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో విద్యార్థులు పాల్గొని 50 యూనిట్లు రక్తదానం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ నరసింహారావు డా.ఎన్వి సుధాకిరణ్, ట్రస్ట్ సిబ్బందిని సన్మానించారు. వీరితో పాటు సెక్రెటరీ జే.వంశీధర్, జాయింట్ సెక్రెటరీ జె.గాయత్రి, ప్రిన్సిపాల్ జేఏసీ శర్మ ఉన్నారు.